## కాంగోలో బోటుబోల్తా : 80 మంది మృతి



**కిన్సాసా :** ఆఫ్రికాదేశం డిఆర్ కాంగో నదిలో పడవ మునిగిపోవడంతో 80 మంది దుర్మరణం చెందారు. ఈ పడవ కిక్కిరిన ప్రయాణికులతో వెళుతుండగా ఈ ఘటన జరిగింది. కాగో ప్రధానమంత్రిగా తొలి మహిళ సుమిన్వ బుధవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ సందడికి ముందుగానే కాంగో మాయిడోంబే రాష్ట్రం ముషై నగరానికి 70 కి.మీ దూరంలో ఉన్న క్వా నదిలో ఈ పడవ ప్రమాదం జరిగింది. పడవలో 275 మంది ప్రయాణిస్తున్నారు. పలువురిని రక్షించి ఆసుపత్రికి తరలించగా, మరో 170 మంది ప్రయాణికులు ఈదుకుంటూ క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఈ దుర్ఘటన గురించి దేశాధ్యక్షుడు షిసెఖెడి స్వయంగా ప్రకటన చేశారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించినట్లు ప్రకటించారు. ఈ విధమైన దురదృష్టకర సంఘటనలు భవిష్యత్‌లో తిరిగి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా దర్యాప్తు అనంతరం ఒక నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని ఆయన కోరారు. మృతుల కుటుంబాలకు ఆయన తీవ్ర సంతాపం తెలియజేశారు. మృతుల కుంటుంబాలకు తగిన సలహా, సహాయం చేయాలని ఆదేశించారు. రాత్రిపూట చీకట్లో పడవ ప్రయాణం కారణంగానే ఈ ఘటన జరిగిందని మాయిడోంబే రాష్ట్ర గవర్నర్ రిటా బోలా దులా ఒక ప్రకటనలో తెలియజేశారు. డిఆర్ కాంగోలో ఈ విధంగా అత్యంత విషాదకరమైన ఘటనలు జరగడం సర్వసాధారణంగా మారిపోయింది.

## నేటి నుండే హాజ్ సందడి



**మక్కా :** ముస్లింలకు అతి పవిత్రమైన హాజ్ యాత్ర సందడి శుక్రవారం నుండి ప్రారంభం అవుతున్నది. చంద్ర దర్శనం ప్రాతిపదికపై ఈ ఏడాది ఈద్ అల్ అధాను ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్నారు. ముస్లింలు జీవితంలో ఒక్కసారైనా మక్కాకు వెళ్ళి తమ పాపాలకు పరిహారం చేసుకుని దైవానికి దగ్గర కావాలని తహతహలాడుతూ ఉంటారు. ఏటా హాజ్ యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. ఒకవైపు ఇజ్రాయిల్‌లో భీకర యుద్ధం కొత్త కొత్త పరిణామాలతో మలుపు తీసుకుంటున్న తరుణంలో ప్రతి సంవత్సరం జరిగే ఈ పవిత్రమైన హాజ్ యాత్ర యథాతథంగా ప్రారంభం అవుతున్నది. ప్రతి సంవత్సరం హాజ్ సందడి పది నుండి 12 రోజులు ముందుగా ప్రారంభం అవుతుంది. రాబోయే 31 సంవత్సరాలకుగాను హాజ్ యాత్ర సందడి ఏటా ఏ ఏ తేదీలలో ప్రారంభం అవుతుందనే క్యాలండర్‌ను ముందుగానే సిద్ధం చేసి విడుదల చేశారు. దీని ప్రకారం 2025 జూన్ 4 న హాజ్ సందడి ప్రారంభం అవుతుంది. 2026 మే 25, 2027 లో మే 14 న, 2028 లో మే 3 2029 ఏప్రిల్ 22, 2030లో ఏప్రిల్ 11 న హాజ్ సందడి మొదలవుతుంది. ఈ వరుసలో 2055లో హాజ్ సందడి జులై 5 న ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది 16న వచ్చిన ఈద్ అల్ అధా పర్వదినం ముస్లింలకు రెండవ అతి పెద్ద పండుగ. గత ఏడాది హాజ్‌ను సందర్శించిన 10.85 లక్షలమంది యాత్రికుల్లో 90 శాతం మంది విదేశీయులే కాగా, 1.84 లక్షలమంది సౌదీ అరేబియా వాసులు. ఆసియా దేశాల నుండి 10.05 లక్షలమంది (57 శాతం) హాజ్ యాత్ర చేయగా, అరబ్ దేశాల నుండి 3.46 లక్షల మంది, ఆఫ్రికా దేశాల నుండి 2.22 లక్షలమంది, యూరప్ నుండి 28,801 మంది 2023లో హాజ్ యాత్ర చేశారు.

# సంపద సృష్టే లక్ష్యం: లేబర్‌పార్టీ మేనిఫెస్టో



పన్నుభారాలుండవ్,బ్రిటన్‌ను పునర్నిర్మిస్తాం

**లండన్ :** బ్రిటన్ మూల మూల ప్రాంతాలలోనూ సంపద సృష్టిస్తామనీ లేబర్‌పార్టీ ప్రజలకు భరోసా ఇచ్చింది. జూలై 4వ తేదీ బ్రిటన్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా లేబర్‌పార్టీ ఎన్నికల ప్రణాళిక విడుదల చేసింది. "మహోన్నతమైన లక్ష్యాలతో బ్రిటన్‌ను పునర్నిర్మిస్తాం" అనే నినాదంతో మాంఛెస్టర్‌లో గురువారం ఉదయం లేబర్ పార్టీ 2024–ఎన్నికల ప్రణాళిక విడుదల కార్యక్రమంలో లేబర్‌పార్టీ అధినేత కైర్ స్టార్‌మర్ ప్రకటించారు. వ్యాపార అనుకూల, కార్మిక అనుకకూల, సంపదసృష్టి అనుకూల విధానాలతో పరిపాలన సాగిస్తామన్నారు. బ్రిటన్ మారు మూల మూలలా సంపద పెంచుతామని స్టార్‌మర్ ప్రజలకు హామీ ఇచ్చారు. 16,17 వయసు వారికి అన్ని రకాల ఎన్నికల్లోనూ ఓటు హక్కు కల్పిస్తామని ప్రకటించారు. "మేం నటించడంలేదు. పన్నులు వసూలు చేస్తాం, అభివృద్ధి చేస్తాం, సంపద సృష్టిస్తాం" అన్నారాయన. "మన ఆర్థిక వ్యవస్థ కుంటుబడింది, కన్జర్వేటివ్‌పార్టీ పరిపాలనలో అనేక సంవత్సరాలుగా మంచానపడిన మన ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలు ఎక్కించాలంటే సంపద సృష్టించాలి, తిరిగి జవసత్వాలు కల్పించాలి, దేశంలో ఆర్థిక సంక్షోభానికి కారణం టోరీల పరిపాలనే" అని ఎన్నికల ప్రణాళిక విడుదల సందర్భంగా చెప్పారు. నేషనల్ వెల్త్ ఫండ్, గ్రేట్ బ్రిటిష్ ఎనర్జీనీ సృష్టిస్తామని, కొత్తగా 15 ఇళ్ళు నిర్మిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. వర్కింగ్ పీపుల్‌కు పన్నుల భారం ఉండదని ఆయన భరోసా ఇచ్చారు. ఆదాయపన్ను, వ్యాట్, ఇన్సూర్యెన్సు భారాలు వారిపై ఉండబోవని వరాలు కురిపించారు. నేషనల్ హెల్త్ సర్వీసెస్‌ను మెరుగుపరుస్తామని, వెయిటింగ్ లిస్టును తగ్గిస్తామని, వారానికి 40,000 కొత్త అప్పాయింట్‌మెంట్లు వచ్చేట్లు చూస్తామనీ, 6,500 మంది టీచర్లను హైర్ చేస్తామనీ, అసాంఘికశక్తులను అణచివేస్తామని హామీలు ఇచ్చారు. ఐతే ఆయన ప్రసంగిస్తుండగా పర్యావరణ ప్రేమికులు కొందరు ఆయనను గేలిచేయడం ప్రారంభించారు. ఐతే వారి అపోహలు తొలగించేందుకు స్టార్‌మర్ తనదైన శైలిలో సమాధానం చెప్పారు.

### డి–డే తప్పిదంపై నన్ను క్షమించండి రిషి సునాక్ వేడుకోలు




సమస్యల సునామీలో చిక్కుకున్న బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ బుధవారం రాత్రి జరిగిన టీవీ ఛానల్ డిబేట్‌లో ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు ఎంతో ప్రయత్నించారు. ఐతే ప్రేక్షకుల నుండి రిషి సునాక్ చాలా కఠినమైన ప్రశ్నలు ఎదుర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, నేషనల్ హెల్ స్కీమ్, జీవన వ్యయాల పెరుగుదల, పన్నులు, విదేశీ వలసలు, వీసా ఆమోదాలు వంటి అంశాలపై సంక్లిష్టమైన ప్రశ్నలు రిషి సునాక్‌కు ఎదురయ్యాయి. డి–డే రోజు ఎక్కువ సమయం నార్మండీలో గడపకుండా వెంటనే వచ్చేయడం తన తప్పిదమేననీ, జాతి ప్రజలు తనను క్షమించాలనీ ఆయన బహిరంగంగా వేడుకున్నారు. దేశప్రజలకు క్షమాపణలు చెప్పారు. జూన్ 6న నార్మం డీ ఘట్టం రెండవ ప్రపంచ యుద్ధపు అతిపెద్ద పరిణామం. 'ఫ్రాన్స్ విముక్తి' జరగడానికి ముందుగా లక్షన్నరమంది సైన్యాన్ని మోహరించి యుద్ధానికి దిగడం, సైన్యం ప్రాణత్యాగాలు, ఫ్రాన్స్ విముక్తి ఘట్టం రెండో ప్రపంచ యుద్ధంలో మిత్రకూటమి గెలుపునకు బాటలు వేయడం వంటి వాటికి కారణమైన జూన్ 6న 80వ సంస్మరణ దినంనాడు యూరప్, అమెరికా నాయకులు అందరూ అక్కడ గుమిగూడారు. రిషి సునాక్ అక్కడ ఎక్కువ సమయం గడపకుండా వెళ్ళిపోవడంతో బ్రిటన్ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. సార్వత్రిక ఎన్నికల వేళ సునాక్ మెడకు ఇది మరో పెద్ద సమస్యగా చుట్టుకుంది.

### జులై 24 నుండి రువాండా అక్రమ వలస ప్రజలు వెనక్కి

యూరప్‌లో అతిపెద్ద సమస్యగామారిన అక్రమ వలసల నివారణ ప్రస్తుతం బ్రిటన్ ఎన్నికల్లో ప్రధానాంశంగా తెరమీదకు రావడంతో ప్రధానమంత్రి రిషి సునాక్ రువాండా ప్రణాళికకు తేదీ ఖరారు చేశారు. బ్రిటన్‌లోకి అక్రమంగా ప్రవేశించిన రువాండా ప్రజలను వెనక్కు తీసుకువెళ్ళి దిగబెట్టేందుకు మొదటి విమానం పార్లమెంటు ఎన్నికలు పూర్తయిన మూడు వారాల తర్వాత జులై 24న బయలుదేరుతుంది.ఎన్నికల వేళ ఈ తేదీని ఆయన ఖరారు చేశారు. ఏటా వేలాదిమంది ప్రజలు ప్రధానంగా సెంట్రల్ ఆఫ్రికా దేశం రువాండా నుండి సముద్రమార్గంలో అక్రమంగా బ్రిటన్‌లోకి ప్రవేశిస్తున్నారు. వీరిని వెనక్కు పంపేందుకు 2022లో ఖరారైన ప్రణాళికపై రెండుళ్ళుగా చర్చలతో వాయిదాలు పడుతున్నాయి.

## తోటి విమాన ప్రయాణికులపై హాలీడే మేకర్ దాడి




**గ్లాస్గో :** విమానంలో ఒక హాలిడే మేకర్ తోటి ప్రయాణికులపై దాడి చేయడంతో వారంతా భయభ్రాంతులకు గురయ్యారు. గ్లాస్గో నుండి బుధవారం సాయంత్రం బయలుదేరి విమానంలో కొద్ది సేపటికే మద్యం మత్తులో ఉన్న పర్యాటకుడు ఒకరు శరీరంపై నిక్కరు తప్ప ఎలాంటి ఆచ్ఛాదనా లేకుండా హడావుడి చేశాడు. తోటి ప్రయాణికులపై దాడి చేశాడు. దీంతో విమాన సిబ్బంది అప్రమత్తమై అతడిని కొట్టి కూర్చోబెట్టి సీటు బెల్టుతో కాళ్ళూ చేతులూ కట్టేసి కూర్చోబెట్టారు. ఈ ఘటనతో పైలట్లు విమానాన్ని ఐర్లాండ్‌కు తరలించి అక్కడే షాన్నన్ విమానాశ్రయంలో దించి ఆ ప్రయాణికుణ్ణి భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఇటీవల విమానాల్లో ఇలాంటి ఘటనలు సర్వసాధారణంగా మారిపోవడంతో యూరప్‌లో కొత్త నిబంధనలు అమలులోకి తీసుకురావాలని విమానయాన సంస్థలు, ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయి. గర్డా కౌంటీ అధికారులు క్రిమినల్ చట్టం కింద అతడిపై కేసు నమోదు చేశారు.

## ఆర్మేనియాలో వేలాదిమంది నిరసన ప్రదర్శన : హింస



**యెరెవాన్ :** పశ్చిమ ఆసియా దేశం ఆర్మేనియాలో పార్లమెంటు వెలుపల గురువారం నాడు వేలాదిమంది నిరసన ప్రదర్శన జరిపారు. పోలీసులు వారిపైదాడి చేశారు. దీంతో ఘర్షణ చెలరేగి ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘర్షణలో 79 మంది ప్రదర్శకులు తీవ్రంగా గాయపడగా, 17 మంది పోలీసు అధికకారులుకూడా గాయపడ్డారు. ఈ ఘటనలో 98 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఆర్మేనియా దేశ అధీనంలో ఉన్న బాకు భూభాగాన్ని పొరుగున దాయాది దేశం అజర్‌బైజాన్‌కు ఇచ్చేందుకు పార్లమెంటు తీర్మానానికి సిద్ధపడింది. 1990 నుండి బాకు భూభాగం ఆర్మేనియా అధీనంలోనే ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంటు లోపల ఆర్మేనియా ప్రధామంత్రి నికోల్ పషిణ్యాన్ ప్రతిపక్షాలు ఈ సమస్యపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతుండగా వెలుపల లాదిమంది నిరసన ప్రదర్శన జరిపారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో హింస చెలరేగింది. కొద్ది నెలలుగా బాకు భూభాగాన్ని అజర్‌బైజాన్‌కు అప్పగించే విషయంపై దేశంలో ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరుపుతున్నారు. అజర్‌బైజాన్‌తో శాంతి ఒప్పందం కుదిరేందుకు సర్వం సిద్ధమైందనీ, ఐతే తాము బాకు భూభాగాన్ని అప్పగించేందుకు ఇష్టపడటం ప్రధానమంత్రి చెబుతున్న మాటలకు విశ్వసనీయత లేకపోవడంతో ప్రజలు కొద్ది రోజులుగా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. నిరసన ప్రదర్శనలు ఆగకుండా కొనసాగుతున్నాయి.

## అర్జెంటైనాలో సంస్కరణలపై వామపక్షాల నిరసన ప్రదర్శన

ఘర్షణల్లో పలువురికి గాయాలు



**బ్యూనోస్‌ఐర్స్ :** అర్జెంటైనాలో ప్రభుత్వం ప్రజావ్యతిరేక సంస్కరణలు ప్రవేశపెట్టడంతో ప్రజలు తిరగబడ్డారు. వేలాదిమంది ప్రజలు దేశ పార్లమెంటు కాంగ్రెస్ ఎదుట గురువారంనాడు నిరసన ప్రదర్శన జరిపారు. వామపక్షాలు, కార్మిక సంఘాలు, సోషలిస్టులు ఈ మితవాద ఆర్థిక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన ప్రద్శన జరిపారు. లక్షలాదిమంది ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ఆర్థిక సంస్కరణలను పార్లమెంటులో ప్రభుత్వం అతిస్వల్ప ఓటు తేడాతో ఆమోదింకముందే పార్లమెంటు వెలుపల వేలాదిమంది ప్రజలు నిరసన ప్రదర్శన ప్రారంభించారు. ప్రదర్శకులు తీవ్ర ఆగ్రహంతో పెట్రోలు బాంబులు విసిరారు. దేశాధ్యక్షుడు జేవియర్ మిలై ప్రతిపాదించిన ఈ వివాదాస్పద ఆర్థిక ప్యాకేజీకి వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వెత్తున నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ ఘర్షణలో ఒకవైపు ప్రజలు, మరో వైపు ప్రభుత్వ పోలీసు విభాగం మోహరించడం, తదనంతర హింస ఆ ప్రాంతాన్ని యుద్ధ భూమిని తలపించింది. మితవాద ఆర్థిక విధానాలు అనుసరిస్తున్న దేశాధ్యక్షుడు మిలై పరిపాలనలో ధరలు ఆకాశాన్ని అంటాయి. ద్రవ్యోల్బణం 300 శాతానికి పెరిగింది. దీంతో అర్జెంటైనాలో మెజారిటీ ప్రజలు పేదరికంలోకి దిగజారిపోయారు. ప్రస్తుతం ఎగువసభలో ఆమోదం పొందిన ఈ బిల్లు తర్వాత తుది దశలో దిగువసభకు త్వరలో ఆమోదానికి ఆనున్నది.

## ఎసిబికి చిక్కిన సిసిఎస్ సిఐ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఒక విషయంలో నిందితుడికి సహకరించేందుకు నిందితుడి నుంచి రూ.3 లక్షల నగదు తీసుకుంటున్న సిసిఎస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఇఒడబ్ల్యూ) టీమ్7 ఇన్‌స్పెక్టర్ చామకురి సుధాకర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బోయిన్‌పల్లికి చెందిన రంగస్వామిపై సిసిఎస్‌లో ఒక కేసు నమోదైంది. తనపై నమోదైన కేసు విషయంలో సహాయం చేసేందుకు రూ.5 లక్షల లంచం అడిగాడు ఇన్‌స్పెక్టర్ సుధాకర్ అడిగాడు. ఈ క్రమంలోనే రంగస్వామి ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే రంగస్వామి నుంచి గురువారం ఇన్‌స్పెక్టర్ సుదాకర్‌కు తన కార్యాలయంలో రూ.3 లక్షలు నగదు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ విధించారు. దీంతో అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## 'మహిళాశక్తి క్యాంటీన్ సర్వీస్'లు

(మొదటి పేజీ తరువాయి)

అటు దీదీ కా రసోయ్ అనే పేరుతో పశ్చిమ బెంగాల్ లోనూ నడుస్తున్న క్యాంటీన్ ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎస్ వెల్లడించారు. ఈ క్యాంటీన్ ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్‌ను సి.ఎస్ ఆదేశించారు.

## ఇడి విచారణ (మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించింది. గొర్రెల పంపిణీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసిన గొర్రెల వివరాలు, లబ్ధిదారుల పేర్లు, వారి బ్యాంక్ ఖాతా వివరాలు వెంటనే పంపించాలని ఇడి కోరింది. జిల్లాల వారీగా ఈ పథకానికి ప్రభుత్వం సబ్సిడి వివరాలను సైతం అందించాలని ఆదేశించింది. లబ్ధిదారుల కోసం ఎవరెవరి వద్ద ఎనెన్ని గొర్రెలు ఏఏ ధరలకు ఖరీదు చేశారనే పూర్తి వివరాలను సైతం తెలపాలని కోరింది. అబ్ధిదారులకు సంబంధించి వ్యక్తి పేరు, చిరునామా, సంప్రదింపు నంబర్లు, బ్యాంక్ ఖాతా నంబర్, బ్యాంక్ పేరు, బ్రాంచ్ పేరు వివరాలను సైతం పంపాలని సూచించింది. జిల్లా వారీగా గొర్రెలను కొనుగోలు చేసిన విక్రేతల వివరాలు కూడా పంపాలన్నది. ఇందుకోసం సంప్రదింపులు జరిపిన వివరాలను కూడా తెలపాలన్నారు. లబ్ధిదారుల నుండి స్వీకరించిన నిధుల వివరాలు, లబ్ధిదారులకు గొర్రెలను రవాణా చేయడానికి ఎంపిక చేసిన రవాణా ఏజెన్సీల వివరాలతో పాటు ఆయా జిల్లాల్లో గొర్రెల రవాణా కోసం పేర్కొన్న రవాణా ఏజెన్సీలు ఉపయోగించిన వాహనాల వివరాలతో పాటు రవాణా సంస్థలకు చేసిన అన్ని చెల్లింపుల వివరాలు జిల్లా వారీగా సేకరించి పంపాలని కోరింది. గొర్రెల దాణా సరఫరాదారుల వివరాలు వారి బ్యాంక్ ఖాతాలు తెలపాలని ఇడి కోరింది. ఈ కుంభకోణంలో ఇడి పూర్తి దృష్టి పెట్టి వివరాలు సేకరిస్తుండడంతో పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు బిఆర్‌ఎస్ పార్టీ నేతల్లో గుబులు రేపింది. ఈ కేసులో ఎసిబి అధికారులు ఇప్పటికే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వద్ద ఒఎస్‌డిగా పనిచేస్తున్న కల్యాణ్‌కుమార్‌తో పాటు పశుసంవర్ధక శాఖ సిఇఒ రాంచందర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులను ఎసిబి గుర్తించింది. తాజాగా ఇడి రంగంలోకి దిగడంతో ఎసిబి అరెస్టు చేసిన నిందితులను త్వరలో ఇడి అధికారులు కోర్టు అనుమతితో విచారణ చేపట్టనున్నారు.

## గోదావరి జలాలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా నీరందిం చలేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు ఎన్‌ఎస్‌పిఎల్ కెనాల్‌కు లింకు చేసేందుకు 9కిమీ. ఉన్న ఎన్కూర్ లింక్ కెనాల్‌ను పూర్తి చేయడానికి రూ.72 కోట్లు మంజూరు చేశామన్నారు. పంపులు ట్రైల్ రన్ చేసేందుకు కావాల్సిన విద్యుత్ సరఫరా కోసం నిధులు వెచ్చించినట్లు చెప్పారు. ఎన్కూర్ లింక్ కె నాల్‌ను రాజీవ్ కెనాల్‌గా నామకరణం చేస్తున్నామని వెల్లడించారు. సీతారామ ఎత్తిపోతల పథకం పుంపు హౌజ్ 1,2,3 సరఫరాప్యాకేజీ పనులనుత్వరితగతిన మొదలు పెడతామన్నారు.

ఇరిగేషన్ సెక్టార్‌ను సర్వనాశనం చేసిన కెసిఆర్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రణాళిక లేకుండా అనాలోచితంగా ఇరిగేషన్ సెక్టార్‌ను గత ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వనాశనం చేసి రాష్ట్రం కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టాన్ని తెచ్చిపెట్టారని సాగునీటి పారుదలశాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.90,4000 కోట్లు ఖర్చుపెట్టి కేవలం 9,30,00 ఎకరాలకు కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోనికి తెచ్చారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.27వేల కోట్లు ఖర్చుచేసిన గత పాలకులు ఒక్క ఎకరా కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. తక్కువ సమయం, తగిన ఖర్చుతో ఎక్కువ సమయంలో సాగునీరు ఇచ్చేందుకు ఇరిగేషన్ శాఖ ప్రణాళికలు తయారు చేసిందన్నారు. సీతారామా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కెనాల్ మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు మేలు జరిగే విధంగా భారీ,మధ్య, చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తి చేసి తీరుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.




అక్రమాలు వెలికితీయాలి : ఎంఎల్‌ఏ కూనంనేని

సీతారామ ఎత్తిపోతల పథకం పనుల్లో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చాయని, ఆ అక్రమాలను ప్రభుత్వం వెలికి తీయాలని కొత్తగూడెం ఎంఎల్‌ఏ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సుమారు రూ.20 వేల కోట్ల అంచనాలతో సీతారామ ప్రాజెక్టు పనులను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని, ఇప్పటికే రూ.9 వేల కోట్లను ఖర్చు చేశారని చెప్పారు. ఇంత మొ త్తంలో డబ్బులు దారపోసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా నీ రందించలేదని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ని ర్మాణంతో పాటు ఖర్చులో అవకతవకలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోందని, ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. గోదావరినదిపై అమ్మగాలిపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నప్పటికీఈ పథకం ద్వారా జిల్లాలోని భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, ఈ ప్రాంతం నీటిని తీసుకెళ్లి వేరే ప్రాంతాలను తడిపి సస్యశ్యాలమం చేస్తామంటే సరిపోదని, వెంటనే ప్రాజెక్టు డిజైన్ మార్చి అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎంఎల్‌ఏలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, డా.తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మట్టా రాగమయి, తదితరులున్నారు.

## శాప్ ఎండీపై కోర్టు ధిక్కరణ కేసు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** శాఖాపరమైన విచారణ పేరుతో 18 ఏళ్లుగా నిలిపివేసిన పెన్షన్ బకాయిలను చెల్లించాలనే గత ఉత్తర్వులను అమలు చేయలేదనే కోర్టుధిక్కరణ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు పూర్తి అయ్యాయి. తీర్పును వాయిదా వేసింది.

స్పోర్టట్స్ అథారిటీ వీసీ, ఎండీ శైలజా రామయ్యర్ ఉద్యోగి శామీర్‌పేట చెందిన కె దొరారెడ్డి వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను జస్టిస్ జస్టిస్ ఎస్ నంద విచారణ పూర్తి చేశారు. గత 18 ఏండ్లగా పెన్షన్ బకాయిలను పిటిషనర్‌కు చెల్లించలేదని పిటిషనర్ లాయర్ చెప్పారు. గత ఏడాది హైకోర్టు ఆదేశించినా చెల్లించలేదన్నారు. దీనిపై శాప్ న్యాయవాది స్పందిస్తూ పిటిషనర్ ప్రభుత్వ ఉద్యోగి. పెన్షన్ను చెల్లించాల్సింది శాప్ కాదని చెప్పారు వాదనలు పూర్తి కావడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

### రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ నియామకంపై పిటిషన్

రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడి నియామకంపై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశించింది. ఇదే వ్యవహారంపై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలంది. హైకోర్టు న్యాయమూర్తిగా చేసిన వ్యక్తికి పరీక్ష అవసరంలేదని సుప్రీంకోర్టు చెప్పిన అంశాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలంది.

రాష్ట్ర వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడి పోస్టును భర్తీ చేయకపోవడంపై న్యాయవాది బగ్లేకర్ ఆకాష్‌కుమార్ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## 'బడ్జెట్' కసరత్తు షురూ

(మొదటి పేజీ తరువాయి)

దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ఖరారు చేశారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలుపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనుంది. వీటిని అమలుచేసే ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు జరిగేలా ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్టు తెలిసింది. ఆగస్టు 15వరకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చే స్తామని ఇది వర కే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దీనికి సంబంధించి ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నారు. ఈ స్కీమును దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ శాఖ బడ్జెట్ ప్రతిపాదనలు ఉండనున్నాయి. కాంగ్రెస్ అధికారంలోనికి రాగానే ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలను నిర్వహించింది. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌కు బదులుగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ణు ప్రవేశపెట్టాయి. కాగాఆగస్టు నుంచి మార్చి వరకు అవసరమైన నిధుల కేటాయింపు కోసం పూర్తిస్థాయి బడ్జెట్ అమల్లోకి రావాల్సి ఉంది. రైతుభరోసా,కౌలు రైతులకు కూడా పంట పెట్టుబడి సాయం ఇలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యాక్రమాలు, పథఖాలకు బడ్జెట్‌లో కేటాయింపు చేయనున్నారు.

కేంద్రం కేటాయింపుల ఆధారంగానే తెలంగాణ బడ్జెట్

ఈ నెల 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో ఇందులో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు, ప్రధాన్యతల ఆధారంగా ఆయా శాఖలకు ప్రతిపాదనలను రూపొందించాలని ఆర్థికశాఖ భావిస్తోంది. అయితే ఈ నెల 15లోపు వెబ్‌పోర్టల్‌లో ఆయా శాఖలు ప్రతిపాదనలు పొందపర్చాలని సూచించింది. జులై నెలాఖరు వరకు పూర్తి స్థాయి బడ్జెట్‌ను అమలులోనికి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగానే జులై చివరి వారంలో శాసనసభ బడ్జెట్ సమావేశాలను నిర్వహించనున్నారు.

18 నుంచి శాఖల వారీగా సమీక్షలు: తొలుత వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల నుంచి ఆర్థిక శాఖ సమీక్ష సమావేశాలు ప్రారంభించనున్నది. ఈ నెల 18న వ్యవసాయ మార్కెటింగ్,సహకార శాఖలు, 21న రెవెన్యూ, పంచాయతీరాజ్, గృహనిర్మాణ, వైద్య శాఖలు, 22న ఆర్అండ్‌బి, ఐటి, పరిశ్రమలు, 26న నీటి పారుదల ,దేవాదాయ అటవీ శాఖ, 27న రవాణ బిసి సంక్షేమ, తదితర శాఖల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడిడ వద్ద ఉన్న ఆయా శాఖలపై ఈ నెల 28 నుంచి జులై 1 వరకు సమీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు.

## ఎపిలో మెగా డిఎస్‌సి (మొదటి పేజీ తరువాయి)

పీజీటీ 286, ప్రిన్సిపల్స్ 52 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ఫైల్‌పై రెండో సంతకం చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 50 సంవత్సరాలకే సామాజిక పింఛన్లు నెలకు రూ.4 వేలకు పెంచుతామని చెప్పిన హామీ అమలుకు సంబంధించిన దస్త్రంపై మూడో సంతకం పెట్టారు. ప్రస్తుతం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు 3 వేలు పెన్షన్ చెల్లిస్తున్నారు. వికలాంగులకు రూ.3,500 ఇస్తున్నారు. ఎన్నికల సందర్భంగా...టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏప్రిల్ నెల నుంచే 4 వేలు చెల్లిస్తామని, జులైలో 4వేలతో మూడు నెలల బకాయి కలిపి మొత్తం రూ.7 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వికలాంగులకు నెలకు 6 వేలు చెల్లించనున్నారు. వారికి కూడా మూడు నెలల బకాయి కలిపి చెల్లించనున్నారు. నాల్గవ సంతకం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, సీఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎస్.సవిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల పలువురు నేతలు ఘనస్వాగతం పలికారు.

## 15 రోజుల్లోపు మధ్యంతర నివేదిక ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ భావిస్తోంది.

**బహిరంగ విచారణకు ..ధ్ధమవుతున్న కాళేశ్వరం కమిషన్..!!**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కూలిన నిర్మాణ పనులపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వర కమిషన్ బహిరంగ విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వచ్చిన ఆరోపణల్లో నిజమెంత? నిర్మాణ సంస్థలపై ఉన్న ఒత్తిడి ఏంటి? అన్న దానిపై ఇప్పటికే అఫిడవిట్ రూపంలో వివరాలు ఇవ్వాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ విచారణ కమిషన్ కోరిన విషయం తెలిసిందే. తప్పుడు వివరాలు ఇస్తే తెలిసిపోతుందంటూ కూడా కమిషన్ వెల్లడిస్తోంది. నిజంగా తప్పుడు సమచారం ఇస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని కూడా హెచ్చరిస్తోంది. ఈ విచారణలో భాగంగా కమిషన్ ముందు కన్‌స్ట్రక్షన్ కంపెనీలు ఎల్ అండ్ టి , నవయుగ, ఆఫ్కాన్ వరుసగా మూడో రోజు హాజరయ్యాయి. నిర్దిష్ట గడువులోగా పూర్తి చే యాలన్న ఆదేశాల మేరకు పనులు చేశామని ఇప్పటికే నిర్మాణ సంస్థల ప్రతినిధులు చెప్పగా, డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ ఇలా అన్ని అంశాలను ప్రస్తావిస్తూ అఫిడవిట్ దాఖలు చేయమని కాళేశ్వరం కమిషన్ ఆదేశించింది. ఆ అఫిడవిట్లు అన్ని పరిశీలించాక అవసరమైన వారిని విచారణకు పిలువనున్న కమిషన్ అఫిడవిట్లు దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలోనూ భాగస్వామ్యం చేయనుంది. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించినా ఇప్పటికీ కమిషన్‌కు విజిలెన్స్ రిపోర్ట్ చేరలేదు. విజిలెన్స్ రిపోర్టు కోసం మరోసారి ప్రభుత్వానికి, విజిలెన్స్ శాఖకు కాళేశ్వరం కమిషన్ లేఖ రాయనుంది. మొత్తంగా టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాతనే ఆర్థికపరమైన అంశాల మీద కమిషన్ దృష్టి పెట్టనున్నట్లు సమాచారం .

## ప్రభుత్వ విధానమేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

అన్నదానిపై ప్రభుత్వాలు తీసుకోవాల్సిన విధాన నిర్ణయమని తెలిపింది. దీనిపై కౌంటరు దాఖలు చేయడానికి గడువు కావాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోరారు. వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఇప్పటికే జాప్యం జరిగిందని తెలిపింది.

మరోసారి గడువు కోరకుండా కుల, మత ప్రస్తావన లేకుండా పాఠశాల రికార్డులను రూపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమేమిటో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను జులై 2వ తేదీకి వాయిదా వేసింది

## గోడ కూలి ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చి ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వారంలో రోజుల్లో పనులు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పదిరోజుల్లోనే పూర్తి చేయించాలని భావిస్తున్నారు. పనులు సవ్వంగా సాగితే త్వరలోనే పూర్తి అవుతాయని.. అలా కాకుండా నిదానంగా సాగితే మాత్రం నెల రోజుల సమయం తీసుకుంటుందని స్థానిక అధికార వర్గాలు పేర్కొంటుండడం గమనార్హం .

